UNIVERSAL
LIBRARY
OU_204531
UNIVERSAL
LIBRARY

OUP—23—4-4-69—5,000.

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T 8H6 M97P    Accession No.

Author

Title

This book should be returned on or before the dat
last marked below.

# ప్రణతి

# దర్శనం

తాత్త్వికుడూ, దార్శనికుడూ, దర్శకుడూ అయిన కవి, తాను దర్శించిన దానిని సుందరంగా, సూటిగా, సుబోధకం చేస్తాడు. ఉదాత్తమైన రచనలను సృష్టిస్తాడు. ఆత్మకు పుష్టినీ, తుష్టినీ ప్రసాదిస్తాడు. తత్త్వశాస్త్రవిషయాలను కవిత్వంలో మలచటం కష్టసాధ్యమైన పని. దానిని వీరు ఎంత నేర్పుగా నెరవేర్చగలిగారో పరిశీలించటం మన పని.

హిమవత్పర్వతశిఖరంపైన, యింద్రకీలాద్రిపైన, అందరికీ అందుబాటు కాని ఏ గిరిగహ్వరంలోనో, దేవుడున్నాడని చూశివచ్చినవాళ్ళు చెప్పారు. కానీ అంతటా నీవున్నావని అంతా ఏకగ్రీవంగా అన్నారు' అంటూ 'గుడిలో గుండెలలో, మండే ఎండలలో, పగిలే బండలలో పరమేశ్వరసాక్షాత్కారం జరుగుతూంది దర్శించండంటున్నాడు. సర్వాంతర్యామియైన భగవంతుణ్ని గుడిలో చూపిస్తున్నారు సనా

తనులు. అది కాదంటున్నారు అధునాతనులు. సనాతనులూ, అధునాతనులూ సమరసన్నద్ధు లయ్యారు. రణరంగం వ్రాతలతో, కూతలతో మారుమ్రోగుతోంది. దేన్ని గురించి వుభయులూ తర్కించుకొంటున్నారో, కాట్లాడుకొంటున్నారో అది సుమారంగా జరిగి కూర్చున్నది. సామాన్య జనం నివ్వెరపడి చూస్తున్నది. 'నీరూపం అందరికీ అందుబాటులో లేకుండాపోయింది. సమాధానాలు దొరుకని సందేహాలకు హృదయం బలియైపోయింది.' ఆ ఆవేదనే పెరిగి, పరిణతి పొంది 'ప్రణుతి' కావ్యరూపం పొందింది.

'గుడిలో ప్రమిదలు వెదజల్లే కాంతుల్లో నీ దరహాస వదనాన్ని దర్శించి, దాన్నే పరమపదసోపానంగా విశ్వసించి, నీ చిదానంద మూర్తినే స్మరించాను. కానీ, యింతలోనే వెలుగుతున్న జ్యోతిలాంటి కలిగిన అనుభూతిని కొందరు మలిపివేశారు. మూర్తిలో భగవంతుడు లేడు. మూర్తి మినహా అతడంతటా వున్నాడు అన్న తాత్వికుల్ని సర్వపదార్థ వ్యాపితుడైనవాడు మూర్తిలో మాత్రం ఎందుకుండడు? అని ఎదురించి, తర్కించారు విగ్ర

హేతువాధకులు యీవిధంగా పోరు ప్రారంభమైంది. యీ యిరుపక్షాలకూ మధ్యన నిలచి మూర్తి అంటున్నాడు. "అంతటా నీవున్నావన్నది అధిగమించని సత్యం, అన్నింటిలో నిను చూడడమే అందరికీ కర్తవ్యం" అందరికి అర్ధమయ్యేటట్లు సత్యాన్నీ, కర్తవ్యాన్నీ బోధించాడు. భగవంతుణ్ని నీవు నీవే నని శాస్త్రం బోధిస్తే, నీవు నీవు కాదు నేనేనని విజ్ఞానవాదులు 'అహం బ్రహ్మోస్మి' అన్నారు. మానవుణ్ని నీవు సృష్టించావని మహాత్ములు విశ్వసించారు. శాస్త్రాలను ఆధారంగా చేసుకొని భగవంతుణ్నే తాము సృష్టించామని శాస్త్రజ్ఞులు హుంకరించారు. వీరివీరి హుంకారాల మధ్య భగవంతుని మనుగడ మాయమై 'సామాన్యుడికి నీ వునికి అగమ్యగోచరమై పోతున్నది' దానితో సామాన్యులలో సంచలనం జాస్తిగా చెలరేగింది. అందుకే అనంతవిశ్వానికి అధినాధుడనుకున్న దేవుడు యింతకీ వున్నట్టా? లేనట్టా? అనే సందేహం అగ్నిలా వ్యాపించి, చివరకు పరమేశ్వరుని అస్తిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతున్నది. ఆసందేహం పాములా మెలికలు తిరిగి, సుడిగాలిలా పరవళ్ళు త్రొక్కి, గర

శాన్ని కక్కుతూ ప్రజల్లో పరివ్యాప్త మౌతున్నది. యిదేం పాపం ప్రభూ! అంటూ సామాన్యుల సందేహ నివృత్తికోసం వారి తరఫున జగద్రక్షకుణ్ణి సత్యాన్ని ప్రదర్శించమని వేడుకుంటున్నాడు. మొట్టమొదట, దేవుడు నిజంగా లేడనుకున్నాడట, అప్పుడాయన దర్శించిన దృశ్యాలను ఒకటొకటిగా చెపుతూ, లోకపువనంలో సుమదారిద్ర్యం, గులాబీ రెక్కలలో దుర్గంధం, నిర్ఘరీ నినాదంలో కర్ణకఠోరత్వం...వీటిని తట్టుకోలేక ఆకాశపుటంచుల్లోకి వువ్వెత్తునలేచి, మబ్బుతెరల్ని చీల్చి, ఇంద్రధనుస్సు గర్భంలో ఏడు రంగులసలులేనేలేవు, అంటాడు. ఇలా జరగటానికి కారణం తనలో దాగివున్న నరరూపరాక్షసుడు (అహంకారం) నీరూపాన్ని చూడకుండా నీమార్గాన్ని వెతక్కుండా నన్ను నిరోధిస్తున్నాడని తన నిస్సహాయతను ప్రకటించటమే గాకుండా, అహంకార స్వరూపాన్ని ప్రస్ఫుటంగా ప్రదర్శిస్తున్నాడు. అలా తననూ, తనలోని దౌర్బల్యాన్ని తెలుసుకొని యిదమిత్థం తేల్చలేని యీ లోకపు వాసనలు నీ వునికిని చూడనీవు, నీ దరికిని చేరనీవు, ఏమిటిది? ఒక్కమాటలో చెప్పాలంటే నీవులేని యీ

నిర్జీవపుఎడారి ఎదలో ప్రకృతి తన సహజగుణాన్నే కోల్పోయింది. నీవు ఓంకారానివో, శిలాప్రతిమవో, సర్వాంతర్యామివో, నీవేరూపంలో వస్తావో, నీవే రూపంలో వున్నావో! నీవు వున్నావంటేనమ్మాము. నీవసలే లేవంటే ఔనన్నాము...కానీ నీవు వున్న నిన్న పచ్చనిపొలాలు, పిచ్చుకలసమూహాలు వెచ్చని సంగీతం పాడేవి. ప్రకృతి రమణీయంగా కనిపించేది. పారవశ్యంతో పరవళ్లు తొక్కేది. ఒక నిర్ణయం లేకుండా సాంకేతికస్థలం కాకుండా అంతటా వున్న నిన్నూ, నీ స్వరూపాన్ని కొందరు సందేహిస్తున్నారు. సమాజంతో నీ బంధుత్వాన్ని శంకిస్తున్నారు. అందుకే మతాల అంతులను అధిగమించి నిన్ను దర్శించాలనే ఆకాంక్ష బహుళంగా నాలో పెల్లుబుకుతూంది అని మనవి జేస్తున్నాడు. మతాలు మంచిమార్గం చూపకుండా మౌఢ్యంలోకి దిగజారుతున్నందుకు, శాస్త్రజ్ఞుల దృష్టి సర్వేశ్వరుని పట్ల సంకుచిత మవుతున్నందుకు తన తీవ్ర ఆక్షేపణను తెల్పుతూ, పారలౌకికచింత లేని వారిని ఆదిమ మానవుడి తండ్రెవరో చెప్పమని నిలదీసి అడుగుతున్నాడు. జ్యోతిక్రింది నీడలాగా విజ్ఞానవేత్తల మను

కునేవాళ్లు నీ విషయమొచ్చేసరికి అజ్ఞానంలో పడటం, అణువును శోధించిన వాండ్లు నిన్ను శోధించలేక పోవటం ఉంతవ్యంగాదని హెచ్చరిస్తున్నాడు.

అద్వైతంగా ఆరంభించిన ఆవేదనను ద్వైతంలోకి దింపుతూ అజ్ఞాన విజ్ఞానాలు, సత్యాసత్యాలు సుఖదుఃఖాలు, వెలుగు చీకట్లు, యివన్నీ సాకార నిరాకారాలల్లో సమపాళ్లుగా వున్నాయంటున్నాడు. తరంగాలకు లేవడం, తురంగాలకు వురకడం బోధించిన వాణ్ని, కాలకూట విషంలో బ్రతికించే ఆశ, మసి బొగ్గులగనిలో మాసిపోని వజ్రాలు నీ వైచిత్ర్యాలకు నిదర్శనాలు అనిస్తోత్రం జేస్తున్నాడు. కష్ట సుఖాలను కలగా పులగంగా కలిపి జగద్రచన జేశావు ప్రభూ!...యీ పద్ధతిలో సాగి, అన్వేషణారీతులతో వేగి, అఖరుకు నిన్నే నిన్నే నిన్నే నమ్ముకుంది లోకం, నిన్నొక్కటి విస్మరించనేరనిదె వివేకం;అని ఖండితంగా చెపుతున్నాడు.

ఇది మూర్తిరచన. మూర్తి జీవనలో, భావనలో ఒక ప్రత్యేక పరివర్తన. లోగా అతని రచనతో పరిచయంవున్నవాండ్లు దీన్నిచూసి విస్తుపోతే పోవచ్చు.

అతని ప్రతిరచనా వెలువడినప్పుడు సాహితీజగత్తులో ఒక కొత్తగొంతు వినిపించటం తప్పనిసరి. అది అతని ప్రత్యేకత.

'భయవిహ్వాలమైన మదికి ప్రసాదించు శాంతి' అన్న భరతవాక్యంతో మనమంతా గొంతు గలుప గలిగితే మూర్తి కృషి ఫలించినట్లు.

ఖమ్మం,
21-2-58 } శ్రీ రామకవచం సత్యనారాయణ

## ఓ ప్రభూ!

హిమ వత్పర్వత శిఖరంపై
నీవున్నావని ఒకరన్నారు;
కాదు-ఇంద్ర కీలముపై
అధిష్టించి యున్నావని
మరియొకరన్నారు.
ఇంద్రకీలముపై
హిమగిరిపై మాత్రమే కాదు
గాలిలో, గగనంలో
అవనిలో, అంబుధిలో
దశ దిశలా
దెస దెసలా
చెట్లల్లో, గుట్టలలో
గుడిలో, గుండెలలో

మండే ఎండలలో
పగిలే బండలలో
అంతటా నీవున్నావని
అంతా ఏకగ్రీవంగా అన్నారు-
అంతా అన్నదాంట్లో
కొంత నిజం లేకపోలేదు
అంతట పరివ్యాపితుడైనా,
ఆకాశంలో, అవనిలో
అనంతసాగర గర్భంలో
అధిష్టితుడై యున్నా.
మనం దర్శించాలి గుడిలో
కాదు-తర్కాల బడిలో
అన్నారు కొందరు సనాతనులు
అదికాదని వాదించారు అధునాతనులు
సనాతనుల
అధునాతనుల
ఆక్రోశావేశాలలో
నీరూపం అందరికీ
అందు బాటులో
లేకుండా పోయింది.

సమాధానాలు దొరకని
సందేహాలకు
హృదయం బలియైపోయింది.
గుడిలోని ప్రమిదలు
వెదజల్లే నిర్మల కాంతుల్లో
నీ దరహాస వదనం
అదే పరమపద సోపానం
అని యిన్నాళ్ళూ విశ్వసించాను;
నీ చిదానందమూర్తినే స్మరించాను.
మూర్తితోనే నీకీర్తి
చెడిందన్నారు కొందరు
మూర్తిమినహా అంతటా
నీవే నన్నారు అందరు
ప్రతి పదార్థం
నీ స్వగృహం
పదార్ధమంటేనే
పరబ్రహ్మమన్నారు
మరికొందరు
సర్వపదార్థవ్యాపితుడైనవాడు
మరి మూర్తిలో ఎందుకులేడన్నారు కొందరు

తార్కికులు-విగ్రహారాధకులు
అంతటా నీవున్నావన్నది
అధిగమించని సత్యం
అన్నింటిలో నినుచూడడమే
అందరికీ కర్తవ్యం.
నిన్ను నీవన్నది శాస్త్రం,
నీవు నేనన్నది విజ్ఞానం
మానవుణ్ని నీవే సృష్టించావని
మహాత్ముల విశ్వాసం
శాస్త్రిలను ఆలంబనంగా
అతణ్ని మేము కల్పించామని
శాస్త్రజ్ఞుల అహంభావం
ప్రాజ్ఞుల, శాస్త్రజ్ఞుల
మేధస్సు పరాకాష్టనందుకున్నది.
సామాన్యునికి నీ వునికి
అగమ్యగోచరమై పోతున్నది
ఇంతకీ, ఈ అనంతవిశ్వానికి
అధినాధుడనుకున్న దేవుడు
ఉన్నట్టా? లేనట్టా?
అనే ప్రశ్న అంతటా

అగ్నిలా వ్యాపిస్తూన్నది
పాములా మెలికలు తిరుగుతోంది
సుడిగాలిలా పరవళ్ళు త్రొక్కుతోంది
గరళంలా చేదును గ్రక్కుతోంది
ఈ నవనాగరికతా ప్రపంచంలో
నీవు నిజంగా లేవని నమ్మాను,
అందుకే ప్రభూ !!
ఈ లోకపు వనమ్ములో
పూవులు లేనేలేవు
ఈ మొక్కల రంగులలో
ఆకుపచ్చదనం లేదు
ఈ వనానగల కోయిల
కూ కూ యని కూయదు
ఈ సెలయేటి నినాదం
కర్ణపేయంగా వుండదు
ఈ గులాబి రెక్కలలో
దుర్గంధం పులుముకుంది
ఈ లోకపు నింగిమీద
నక్షత్రాలు లేవులేవు
నింగినున్న మబ్బులపై
రంగురంగు తెరలు లేవు

ఆకాశం తాకునట్లు
విహంగములు ఎగురలేవు
ఇంద్రధనుస్సు గర్భంలో
ఏడురంగు లసలు లేవు
అమావాస్య నిశిలో
అడుగుల సవ్వడివలె,
భయకంపిత హృదయంలో
మ్రోగే దడదడవలె,
మృత్యువు ఆగమనంలో
బెదిరే కాయంవలె
నాలోనే యిమిడివున్న
నరరూపపు దానవుడు
నీ ఉనికిని చూడనీడు
నీ మార్గము వెతుకనీడు
ఎరకోసం ప్రాకులాడు
మందబుద్ధి మీనంవలె
శ్లేష్మంలో తిండికొరకు
దేవులాడు ఈగలాగు
సంసారంలో సౌఖ్యం
కలదనుకొను భోగివోలె
ఇతమిద్ధం తేలనట్టి

ఈ లోకపు వాసనలు
నీ ఉనికిని చూడనీవు!
నీ దరికిని చేరనీవు!
నీవు లేని
ఈ నిర్జీవపు ఎడారి ఎదలో
రాయిలేదు, రప్పలేదు
ఈ కీకారణ్యంలో అడుగుల సవ్వడి లేదు
ఈ భయంకర నిశీధంలో
మిణుగురుల కాంతిలేదు
ఈ సముద్రగర్భపు చీకటిలో శీతలతలేదు
ఈ గుడిగంటల చప్పుడులో
భావికాల దీప్తిలేదు
ఈ సాగర వైశాల్యానికి అవధీ, పరిధీ లేదు
ఆశనిరాశల అల్లిక మలుపులలో
జీవన్మరణపు బిగి కౌగిలిలో
చావుబ్రతుకుల సాంధ్యకాల నీరంధ్రంలో
కూడుగుడ్డల కూడలిలో
సుఖదుఃఖాల సమన్వయంలో
కుమిలి కుమిలి చితికే బ్రతుకుల
జీవితచితిపై నీ జాడలు
కటిక చీకటిలోని క్రీనీడలు.

నీ వే రూపంలో వున్నావో, నిజంగా తెలియదు
నీ వే రూపంలో వస్తావో నమ్మలేము. నమ్మలేము
నీవే ఓంకారమ్మన నమ్మి నిన్ను స్మరించాము
నీవే శిలారూపమ్మన నమ్మినిన్ను కొలిచాము
నీవే సర్వాంతర్యామివన, నమ్మినిన్ను తలిచాము
నీవంతటా వున్నావంటే నమ్మాము
నీవసలే లేవంటే ఔనన్నాము

నీవున్నావో! లేవో! కాని
నిన్ను నమ్మిన 'నిన్న' ఎంతో నిశ్శబ్దంగా వుండేది
నిన్ను చూశారేమో! నిన్నటివారు· నిరుత్సాహ పడలేదు
నిన్న నీవు వున్నావేమో! నీరు నిర్మలంగా పారేది
నిన్న నీవు వున్నావేమో! నింగి నిర్భయంగా వుండేది
పచ్చని పొలాలు. పిచ్చుకల సమూహాలు
వెచ్చని సంగీతం పాడేవి.
ధన ధాన్యాలకూ, ఆయుః ప్రమాణానికీ
అంతువుండేది గాదు

ఓ ప్రభూ!
ఆకాశంలో అనంతసాగర గర్భంలో
నరులలో, గిరులలో
న్యాయంలో, ధర్మంలో
నీవున్నావని

అంతటా నీవగుపడుతావని
అంతా చెబుతున్నారు—
ఒక నిర్ణయం లేకుండా
సాంకేతిక స్థలం కాకుండా
అంతటా నీవుంటా వంటున్నారు;
సందేహిస్తున్నారు నీ స్వరూపాన్ని కొందరు
సమాజంతో నీబంధుత్వాన్ని అందరు
అందుకే నిన్ను సందర్శించాలని ఆకాంక్ష
దానికి నేను విశ్వసించను మతాల ఆంక్ష
మతానికి నీ పతీతుడవు
కావని మరొక వాదం
అందుకే నీఉనికి అస్థిరం
అని యింకో నినాదం
మతం అంటే మౌఢ్యం అని కొందరు
మతం అంటే మార్గం అని అందరు
సమాధానాలు లేని సందేహాలు
కొల్లలు - కొల్లలు నిస్సందేహాలు
మానవుణ్ని మానవుడే
కన్నాడన్నది లౌకికం.
మరి ఆదిమ మానవుడికి
తండ్రెవరో? కీలకం

విశ్వ విశ్వాంతర
రహస్యాలను ఛేదించే విజ్ఞానం,
విశ్వ విశ్వాంతరాల సృష్టికి కారకుడైన
విశ్వంభరుని నమ్మలేని అజ్ఞానం
ప్రస్ఫుట విస్ఫుట కాంతుల
ప్రసరించే జ్యోతి క్రింద కీనీడలు
వెలుగు వెనుకనే చీకటి
విజ్ఞునిలో అజ్ఞానం
అజ్ఞాతంలో నున్న
అణువును కనుగొన్న మానవుడు
విజ్ఞాన జ్యోతివై
విలసిల్లే నిన్ను కనుగొనడు.
ఓ ప్రభూ! నిన్న నీవు
జ్ఞానంలో, అజ్ఞానంలో
సత్యా సత్యాలలో
సుఖ దుఃఖాలలో
సూర్యుని కిరణాలలో
సాగర తరంగాలలో
సాంద్ర సైకత స్థలాలలో,
కరి మకరులలో
కాషాయ వస్త్రాలలో

ఓషధీ వనస్పతులలో
ఓం హ్రీంకార ధ్వనులలో
సప్తస్వరాలలో
సాహితీ స్రవంతిలో
సాకార నిరాకారాలల్లో
సమపాళ్ళల్లో అగుపించావట.
కవికలంలో నీవావహించి
కైతను సాగించావట
గాయకుని గొంతులో
గూడును కట్టుకొని
గానవాహినిని ప్రవహింప జేశావట
మూలికల మహత్తుకు
మూలాధారమవై
అరిష్టాల నడుగంటించావట
అరుపులలో ఆసనం వేసికొని
సుస్వరాలను పలికించావట
ప్రియురాలి పమిటలో ప్రవేశించి
వక్షోజాలను ఉబికించావట
దేశభక్తుల గుండెల్లో దాగి
అసువులను అర్పణం చేయించావట
యోధుని మూర్ధంమీద చేరి

నరాలలో నెత్తురును సరింపజేశావట
ఉలికి మొలవుగా నిలిచి
రాతిని నాతిగా చెక్కించావుట
అజ్ఞానం ప్రబలినచోటల్లా
విజ్ఞానివై జన్మించావట
మధుకరి నోటిలోనికి
మధువును జొప్పించితివట
పూవుల రెక్కలనిండా
తావులనే పులిమితివట
వుదయించిన శిశువునోట
ముదిత స్తనాన్నుంచితివట
పుత్రహీన కనుకొలకుల
బాష్పవృష్టి కురిసితివట
తరంగాలకు లేవడం
తురంగాలకు ఉరకడం
నీవే బోధించావట
మృత్యుగహ్వారంలో ప్రవేశించే
ప్రతిప్రాణికి పెనుగులాట
నీపై నీవే నేర్పావట
మకరేంద్రుని మస్తిష్కంపైని మాణిక్యం

సరీసృపం నెత్తిమీద మణి
కరి దంతాలలోని ముత్యాలు
కాలకూటవిషంలో బ్రతికించే ఆశ,
మసిబొగ్గుల గనిలో మాసిపోని వజ్రాలు
ఇవన్నీ నీ వైచిత్ర్యాలట!
జీవిత చదరంగంలో నీవాడిన పాచికలట
కాలకూట విషానికి
దగ్గరలో అమృతాన్ని
కష్టాలకు అనుబంధంగా
సుఖాలను
కలగాపులగంగా
కలిపి కలిపి
నీవే అల్లావట
అగుపించినదే సత్యం
అగుపించనిదంతా అబద్ధం
అని ఒకడు
నీవు సాకారుడవే కాని
నిరాకారుడవుకావని మరొకడు
నీవు నిరాకారుడవే కాని
సాకారుడవు కావని యింకోడు
నీ అన్వేషణ సాగించిన

ముప్వురిలో మొదటివాడు
కాచుక కూర్చున్నాడు;
నిను సాకారునిగానే
చూడదలచుకున్నవాడు
నిను దరిశించాడేమో!
వెనుదిరిగిప్పటికి రాడు;
నీకై పయనం సాగించిన
నిన్ను నిరాకారమనిన
వాడు ప్రతి పదార్ధరూప
పరిశీలన సాగించెను.
నినుగాంచక మరలిరాడు
కబురుకోసం కాచుకున్నవాడు
తరాలనూ, యుగాలనూ
తర్క వితర్కాలతో
శుష్కాలోచనతో
శూన్య హస్తాలతో
లెఖ్కలు బెడుతున్నాడు—
ఓ ప్రభూ!
అయితే నీ ఉనికి
తెలిసేదెలా
ఇంతకీ నీవున్నటా?

లేనట్లా ?
నీవు లేనిదే
నిజమైతే
తగాదాకు
తావులేదు—
నీరు సాకారం
బుడగ సాకారం
నీటిలో నీరై
అదృశ్యమైన బుడగ
సాకారమా ?
నిరాకారమా ?
నీలంగా అగుపించే
ఆకాశం సాకారమని
సామాన్యుడు;
ఆకాశం అంటూ ఒక్కటి
అసలే లేదని శాస్త్రజ్ఞుడు
అయితే
అనంతవిశ్వ
వ్యాపితమైన
వినీలగగనం
ఉన్నట్టా? లేనట్టా?

అగుపించినదే
'అవును' అన్నవాడు
అగుపించిన దాన్ని
దేనినీ ఒప్పుకోడు
గర్భవతి గర్భంలోని
శిశువును,
ప్రసవించనిదే
ఒప్పుకోడు
సూర్యాస్తమయం
తదుపరి
సూర్యుని స్థిరత్వాన్ని
నమ్మడు-
శీతాంశుడు
చంద్రికలను
చిలుకుతున్నాడు కాబట్టి
చంద్రుడు
నలుపంటే
నమ్మడు-
ఇంతకీ తేలేదెలా నిజం
త్రవ్వనిదె బయటపడదు ఖనిజం

అయితే ప్రభూ!
ఏది నిజం ? ఏదబద్ధం ?
ఏది ధర్మ ? ఏదధర్మం ?
ఏది అవును ? ఏది కాదు ?
ఏది నిత్యం ? ఏది కాదు ?
ఏది మార్గం ? ఏది కాదు ?
ఏది పుణ్యం ? ఏది పాపం ?
ఇవన్నీ యిదమిద్ధమని తేలేదెలా?
హే ! ప్రభూ !
జగద్రష్ట !!
సప్తరంగులు
సూర్యునిలో
సంగమించి
తెలుపుగా
అగుపించునటుల,
సర్వమతాలలో
ఘనీభవించిన నీవు
ఏకరూపివిగా
ప్రకాశించు-
సత్యాన్నీ న్యాయాన్నీ
సముద్ధరించు

మానవునిలోని
మానవత్వాన్ని
మరుగుపెట్టకు
అవినీతి భీకరాట్టహాసం చేస్తున్నది
అన్యాయం అంతటా వ్యాపిస్తోంది,
అధర్మం అడుగడుగునా ఆవరిస్తోంది
నడిసముద్రాన నిలచిన
నరలోకానికి
నావికుడవై నిలచి
చుక్కానిని ధరించి
గమ్యానికి చేర్పించు.
అదును కాలేదని
ఆలస్యం చేయకు !
మానవుణ్ని మానవుడే
కబళించగ చూడకు :
అనాధులకు నాధుడవని
అన్నారయ్యా ! నిన్నే !
నిరుపేదల పెన్నిధివని
వర్ణించిరి నిన్నే !
ఆపన్నుల కిత్తువంట
అభయహస్త మో ప్రభూ !

భయ విహ్వాలమైన మదికి
ప్రసాదించు శాంతి !
అంధకార బంధుర మిది
ప్రసాదించు కాంతి !
గగనంలో విహంగాల
నెగిరించే తండ్రీ !
కడలిలోని తరంగాల
నడలించే తండ్రీ !
నిన్నే ! నిన్నే !! నిన్నే!!!
నమ్ముకుంది, లోకం.
నినొక్కొక్కట విస్మరించ
నేరనిదె వివేకం,
ఐహిక, ఆముష్మిక
పథపథ నిర్దేశీ !
దృశ్యాదృశ్య జగదో
ద్ధారక ! రక్షించు ప్రభూ !!

ఓం శాంతిః